ప్రొ: వడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పోచమ్మమైదాన్ చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 20 | సంచిక : 353 వెల : 4 శనివారం 13 డిసెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# తెలంగాణలో రూ.58 వేల కోట్ల పెట్టుబడులకు అమెజాన్ రెడీ

తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడిని తీసుకొచ్చింది. తెలంగాణలో వేల కోట్ల పెట్టుబడి పెట్టడానికి అమెజాన్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ తమ కార్యకలాపాలను భారీగా విస్తరించనుంది. దీనిలో భాగంగా రూ.58 వేల కోట్ల (7 బిలియన్ అమెరికన్ డాలర్లు) పెట్టుబడితో, క్లౌడ్ సెంటర్ల విస్తరణ కోసం.. అమెజాన్.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఒక వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. అమెజాన్–తెలంగాణల మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా రాష్ట్రం ఒక కీలకమైన డిజిటల్ మౌలిక సదుపాయాల మైలురాయిని సాధించినట్లు అయ్యిందని అధికారులు అంటున్నారు.రేవంత్ సర్కార్.. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని పెట్టుకున్న లక్ష్యానికి.. అమెజాన్ ఒప్పందం ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అమెజాన్‌తో కుదిరిన ఈ ఒప్పందం గురించి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం.. తమ డేటాసెంటర్ సామర్థ్యాన్ని వేగంగా పెంచుకోవడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించనుంది. అంటే విద్యుత్, ప్రభుత్వం నుంచి అనుమతులు, భూమి, కనెక్టివిటీ, వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం వంటి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడమే కాక.. ప్రభుత్వం నుంచి అన్ని రకాల మద్దతు అందించనుంది.రాబోయే 14 సంవత్సరాల్లో 7 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో, హైదరాబాద్‌లోని రీజియన్‌ను మరింత బలోపేతం చేయనున్నారు. అమెజాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం. తెలంగాణలో ఏఐ, ఆవిష్కరణలు, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలను ప్రధాన వృద్ధి ఇంజిన్‌లుగా



మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. అమెజాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు.. తెలంగాణ రాష్ట్రం మీద విశ్వాసం ప్రకటించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలోకి వచ్చిన ఈ భారీ పెట్టుబడులు.. తమ పాలన, స్థిరత్వం, 'తెలంగాణ రైజింగ్ 2047' పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అమెజాన్ ఒప్పందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే తమ లక్ష్యాన్ని మరింత వేగవంతం చేయనుంది అని పేర్కొన్నారు.అనంతరం ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. అమెజాన్ వెబ్ సర్వీస్ విస్తరణతో.. హైదరాబాద్ ఇండియా డేటాసెంటర్ రాజధానిగా నిలుస్తుందన్నారు. అమెజాన్ ఒప్పందం.. రాష్ట్రంలో ఉద్యోగాలు, ఆవిష్కరణ అవకాశాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్లౌడ్, ఏఐ రంగాల్లో అవకాశాలను విస్తృతంగా పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుదుటపడిన ఇండిగో సంక్షోభం

## - శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్




**న్యూ ఢిల్లీ :**ఇండిగో సంక్షోభం వల్ల వేల సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇండిగో సంక్షోభం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుండగా, పౌరవిమానయాన శాఖకు శీతాకాలం రూపంలో మరో సవాల్ ఎదురుకాబోతోంది. శీతాకాలంలో ఏర్పడే పొగమంచు ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడుతోంది. ఈ క్రమంలో పొగమంచు వల్ల ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది.ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ఎయిర్?లైన్స్?తో పాటు డీజీసీఏ, ఏఏఐ, సీఐఎస్ఎఫ్ వంటి నిర్వహణ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు విమానయాన, నిర్వహణ సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. విమాన సర్వీసులపై పొగమంచు ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఎస్ఓపీలను అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా విమానయాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించాలని, రియల్? టైమ్? డేటా మార్పిడి, వార్? రూమ్? యాక్టివేషన్, కాట్? కంప్లైంట్?? వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రామ్మోహన్? తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే స్పష్టమైన జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు.

# జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

**ఢిల్లీ:** జన గణనపై కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. జనాభా గణనను రూ. 11,718.24 కోట్ల వ్యయంతో నిర్వహించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. 2027లో దేశవ్యాప్తంగా రెండు విడతల్లో జరగనున్న జనగణన జరగనుందని కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఇళ్ల జాబితా రూపకల్పన జరుగుతుందని వెల్లడించారు. ఆ తర్వాత ఏడాది ఫిబ్రవరి నుంచి దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణను కూడా జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రివర్గంలో తీసుకున్న అంశాలను వివరించారు.

**కీలక నిర్ణయాలు ఇవే.**

1. 2027లో రెండు విడతల్లో జరగనున్న జనగణన కోసం రూ.11,718 కోట్ల బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించింది.ఈ జనగణనను డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి నిర్వహించనున్నారు.
2. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన' గా మారుస్తూ నిర్ణయం
3. ఈ పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదికి ఉన్న గరిష్ఠ పని దినాలను 100 నుంచి 120 రోజులకు పెంచింది. రోజు కూలీని రూ.240గా నిర్ణయించింది. రూ.1.51 లక్షల కోట్లు కేటాయింపు.



4. బొగ్గు గనుల్లో పలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.
5. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 పెంచాలని నిర్ణయం తీసుకుంది.
6. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది.
7. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
8. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కింద రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం
9. పీఎం కిసాన్ సంపద యోజన. రూ.6,520 కోట్లు కేటాయింపు.
10. క్వాంటం టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయింపు

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్:** సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ కృష్ణఆదిత్య గురువారం ప్రకటన విడుదల చేశారు. జనవరి 21లోగా దరఖాస్తులు సమర్పించాలి . ఫిబ్రవరి 22న రాష్ట్ర వ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆర్జేడీగా సోమిరెడ్డికి అదనపు బాధ్యత : పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ ఆర్జేడీ ఈ విజయలక్ష్మి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఓపెన్‌స్కూల్ సొసైటీలో పనిచేస్తున్న సోమిరెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్‌గాను సోమిరెడ్డికే అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ నవీన్ నికోలస్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

# హామీలు ఇవ్వడమే తప్ప ప్రభుత్వం నెరవేర్చిందేమీ లేదు

**హైదరాబాద్:** నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు.పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బడ్జెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎససీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోజాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్?, ఆశిశ్ దూబె, సాయి పాల్గొన్నారు.

# పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

**హైదరాబాద్, డిసెంబర్ 12:** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హెూరాహెూరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా..



# దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం

**న్యూ ఢిల్లీ :**దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం–ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు.



వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో!రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన దేశంలోని చాలా పెద్ద నగరాలు ప్రాణాంతక గాలిముసుగులో జీవిస్తున్నాయి. కోట్లాది పిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇది రాజకీయాల అంశం కాదు. అధికారపక్షం– ప్రతిపక్షం అందరూ ఏకాభిప్రాయం కాగలిగే విషయం ఇది" అని అన్నారు.దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి.

# విశాఖ కాగ్నిజెంట్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 12:** విశాఖపట్నం రావడం తన సొంతింటికి వచ్చినట్లుగా ఉందని కాగ్నిజెంట్ సంస్థ సీఈవో రవికుమార్ వెల్లడించారు. విశాఖపట్నం నగరం భవిష్యత్తులో ఎ.ఐ హబ్‌గా మారుతుందన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలోని కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. ముందుగా 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఒప్పందం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. తాము జీసీసీ సెంటర్ సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు.విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్, సత్వా సంస్థతోపాటు మరో ఏడు ఐటీ సంస్థలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తోపాటు కాగ్నిజెంట్ సంస్థ ప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. ఈ కాగ్నిజెంట్ సంస్థకు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతా ఉన్నాయని గుర్తు చేశారు.అంతేకాదు.. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ఈ సంస్థ ఉందని వివరించారు. భారత్ నుంచే దాదాపు రెండున్నర లక్షల మంది ఈ సంస్థలో పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో 80 శాతం మంది భారతీయులేనని పేర్కొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మొదటి విడత పోలింగ్ సరళిని పరిశీలించిన వరంగల్ కలెక్టర్



**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ గారు పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కొత్తపల్లి గ్రామాల్లోబీ రాయపర్తి మండలంలోని దుబ్బతండ, రాగన్నగూడెం గ్రామాల్లోబీ మరియు పర్వతగిరి మండలంలోని ఏబీ తండా, పర్వతగిరి కేంద్రాలలో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, మరియు ఎన్నికల నియమావళి అమలు తీరును కలెక్టర్ గారు క్షుణ్ణంగా సమీక్షించారు.

# రాజీతో సమస్యను పరిష్కరించుకోండి': జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు

**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
ఈ నెల 21వ తేదీ ఆదివారం జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ అదాలత్‌కు సంబంధించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం విడుదల చేశారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ:
ఈ నెల 21, ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కింది కేసులలో కక్షిదారులు రాజీ పడే అవకాశం **ఉంటుందని తెలిపారు:**

- **క్రిమినల్ కంపౌండబుల్ కేసులు**
- **సివిల్ తగాదా కేసులు**
- **ఆస్తి విభజన కేసులు**
- **కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు**
- **బ్యాంకు రికవరీ**




- **విద్యుత్ చౌర్యం**
- **చెక్ బౌన్స్**

రాజీయే రాజ మార్గమని ఆయన అన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడీషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కావున, ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏఎస్పీ శుభం, ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్‌స్పెక్టర్లు రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

# రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో వరంగల్ కలెక్టర్ సమీక్ష




**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
ఈ నెల 14వ తేదీన జిల్లాలో జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై వరంగల్ జిల్లా కలెక్టర్ గారు నోడల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలపై కలెక్టర్ గారు ముఖ్యంగా దృష్టి సారించారు.

# బలవంతపు వసూళ్ళకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ట్రాన్స్‌జెండర్లకు హైదరాబాద్ సీపీ సజ్జనర్ హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ట్రాన్స్‌జెండర్లను హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను వీడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని వారికి ఆయన హితవు పలికారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) ఆడిటోరియంలో 250 మంది ట్రాన్స్‌జెండర్లతో హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అదనపు డీజీపీ చారు సిన్హా, ఐపీఎస్ గారు పాల్గొన్నారు. వారు నేరుగా ట్రాన్స్‌జెండర్లతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ: ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు తరచూ శాంతిభద్రతల సమస్యలకు, ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ మధ్య ట్రాన్స్‌జెండర్లపై ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. శుభకార్యాల



పేరుతో ఇళ్లపై పడి యజమానులను వేధించడం సరికాదు. ఇలాంటి బలవంతపు వసూళ్లను సహించం. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఎంతటి వారినైనా కటకటాల వెనక్కి పంపిస్తాం. మీపై నమోదయ్యే కేసులు మీ భవిష్యత్తును నాశనం చేస్తాయి. అమాయక ప్రజలను ఇబ్బంది పెడితే జైలు శిక్షలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేస్తూ, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరలోనే ఒక సమగ్రమైన పాలసీని ప్రభుత్వం తీసుకువస్తున్నట్లు తెలిపారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ట్రాన్స్‌జెండర్లకు అండగా ఉంటుందని చెప్పారు.'ప్రైడ్ ప్లేస్'తో సమస్యల పరిష్కారం: ఏడీజీ చారు సిన్హాట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికే మహిళా భద్రత విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని సీఐడీ, మహిళా భద్రతా విభాగ అదనపు డీజీపీ చారు సిన్హా గారు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా, ఎవరైనా వేధించినా నిరభ్యంతరంగా ఈ వింగ్‌ను ఆశ్రయించవచ్చని ఆమె అన్నారు. చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ, సమాజంలో హుందాగా జీవించాలని సూచించారు.గుర్తింపు కార్డులు తప్పనిసరి :హైదరాబాద్ జిల్లా ట్రాన్స్‌జెండర్ సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ శ్రీ రాజేందర్ గారు మాట్లాడుతూ.. తెలంగాణలో దాదాపు 50 వేల మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు పొందాలంటే, ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డులు తప్పక తీసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లకు కార్పొరేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపుపై హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష



**హనుమకొండ, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపు అంశంపై జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ గారు వివిధ శాఖల అధికారులతో ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులకు సత్వరమే, న్యాయబద్ధంగా పరిహారం అందజేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పరిహారం చెల్లింపు ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని తగ్గించాలని, బాధితులకు మానసిక మద్దతు (కౌన్సిలింగ్) అందించాలని కలెక్టర్ గారు అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి, బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని ఆమె సూచించారు.

# డ్రగ్స్ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలతో అత్యున్నత స్థాయి సమన్వయ సమావేశం

**హైదరాబాద్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
డ్రగ్స్ నియంత్రణ చర్యల్లో భాగంగా, బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలతో అత్యున్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ భేటీకి ఐబీ (ఇంటెలిజెన్స్ బ్యూరో), డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్), ఎన్‌సీబీ (నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో), ఎక్సైజ్, కౌంటర్ ఇంటెలిజెన్స్, ఈగల్, ఎఫ్ఆర్ఆర్వో తదితర కీలక విభాగాధి కారులు హాజరయ్యారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని ఏరిపారేసేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై ఎటువంటి నిఘా ఉంచుతామో, డ్రగ్స్ నేరగాళ్లు, పెడ్లర్లపైనా అదే స్థాయి నిఘా పెడుతున్నట్లు స్పష్టం చేశారు. నగరంలో మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌కు చెక్



పెట్టేందుకు లి'హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్' (హెచ్-న్యూ)లిను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న బృందాలకు అదనంగా మరో నాలుగైదు కొత్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క రోజుతో ముగిసే ప్రక్రియ కాదని, అది నిరంతర పోరాటమని తెలిపారు. ఈ క్రమంలో అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలని ఈ సమావేశంలో సూచించడం జరిగింది. ఇకపై ప్రతి నెలా అన్ని ఏజెన్సీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, కేసుల పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు. డ్రగ్స్ కట్టడికి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తామని అధికారులు వెల్లడించారు.

# ఇల్లంద, దివిటిపల్లి కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన వరంగల్ కలెక్టర్: ఓట్ల లెక్కింపులో ఖచ్చితత్వం పాటించాలని సూచన

**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):**
వరంగల్ జిల్లా కలెక్టర్ గారు వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం చేసిన ఏర్పాట్లను ఆమె ఈ సందర్భంగా సమీక్షించారు. ఓట్ల లెక్కింపులో ఖచ్చితత్వం (ఎక్కువ/తక్కువ లేకుండా) పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిబంధనల ప్రకారం లెక్కింపు పూర్తి చేయాలని ఆమె ఎన్నికల సిబ్బందిని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను, ఫలితాల ప్రకటన, మరియు పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా కలెక్టర్ గారు పరిశీలించారు





# రెండవ విడత ఎన్నికల సందర్భంగా గీసుగొండ, దుగ్గొండి మండలాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన






**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):** వరంగల్ జిల్లా కలెక్టర్ గారు జిల్లాలో రెండవ విడతలో జరగనున్న ఎన్నికల సందర్భంగా గీసుగొండ, దుగ్గొండి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆ మండలాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల (ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల) మరియు హరిత పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు.

ఎన్నికల సామాగ్రిని పకడ్బందీగా, సకాలంలో సిబ్బందికి అందజేయాలని, అలాగే పర్యావరణహితంగా ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో సమర్థత, పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారు సూచించారు

# మామునూరు ఎయిర్‌పోర్ట్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులలో ఆర్ అండ్ ఆర్, భూసేకరణ పురోగతిపై సమీక్షా సమావేశం





**వరంగల్, డిసెంబర్ 12, 2025, (న్యూస్9):** వరంగల్ జిల్లా కలెక్టర్ గారు గౌరవ ఆర్ అండ్ ఆర్ (రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) కమిషనర్ గారితో కలిసి మామునూరు ఎయిర్‌పోర్ట్ మరియు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులలో అమలు చేస్తున్న ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాలు, మరియు జిల్లాలో చేపడుతున్న భూసేకరణ పురోగతిపై ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్ట్ మరియు టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ యొక్క ప్రస్తుత స్థితి, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస, పునఃస్థాపన (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీల అమలు తీరును అధికారులు క్షుణ్ణంగా సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే నిర్వాసి తులకు సమయానికి, న్యాయబద్ధంగా నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు అందించాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ మరియు కలెక్టర్ గారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఒకే గ్రామం- 2 పంచాయతీలు, 2 మండలాలు, రెండు జిల్లాలు

**ఒకే గ్రామం రెండు పంచాయతీలు 2 మండలాలు** 2 జిల్లాల్లో విస్తరించి ఉందంటే వినడానికే ఆశ్చర్యంగా ఉంది కదూ! పక్కపక్కనే ఉన్న రెండు గ్రామాల పేర్లు ఒకటే ఉండటం మీరెప్పుడైనా విన్నారా? నిజానికి మన తెలంగాణ రాష్ట్రంలోనే ఇలాంటి గ్రామాలు ఉన్నాయి. మరి అవి ఏ జిల్లాల్లో ఉన్నాయి, వాటి ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందామా?ఒకటే గ్రామంలో రెండు జిల్లాలు, 2 గ్రామాలు, 2 మండలాలు : చిన్న టౌన్?లా కనిపించే రంగారెడ్డి జిల్లాలోని మాల్ గ్రామం 2 జిల్లాలు, 2 మండలాలు, 2 గ్రామపంచాయతీల్లో విస్తరించి ఉంది. మాల్ గ్రామంలోని కొంతభాగం రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం మాల్ పంచాయతీ పరిధిలో, మిగిలిన భాగం నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల పంచాయతీ పరిధిలో ఉంది. ఈ రెండు ప్రాంతాలను మర్రిగూడ వెళ్లే రహదారి విభజిస్తుంది.గ్రామపంచాయతీలు వేరైనప్పటికీ మొత్తం ప్రాంతం మాల్‌గానే ప్రసిద్ధి అని స్థానికులు చెబుతున్నారు. మాల్? గ్రామ పంచాయతీ పరిధిలో 12 వార్డులు, 3,639 మంది ఓటర్లు ఉన్నారు. అటు గొడుకొండ్ల పంచాయతీ పరిధిలో 14 వార్డులు, 4,882 మంది ఓటర్లు ఉన్నారు. ఈ రెండు ప్రాంతాల్లోనూ మూడో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నాగార్జునసాగర్ వైపు వెళ్తుంటే మాల్ తర్వాత వచ్చే కొలుకులపల్లి రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉంటుంది. మాల్ పంచాయతీ ఇటీవల ఫ్యూచర్ సిటీలో కూడా భాగమవ్వడం విశేషం. ఇవి మాల్? గ్రామం వెనకున్న ఆసక్తికరమైన విశేషాలు. అసలు ఇలాంటి ఓ గ్రామం కూడా ఉందని చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంటారు.%రెండు గ్రామాల పేర్లు అల్లిపల్లి : ఇలాంటిదే మరో కథ ఇది. ఆ ఊరు, కాదుకాదు ఆ ఊళ్ల పేర్లు అల్లిపల్లి. అదేంటి 'ఊళ్ల పేర్లు' అనుకుంటున్నారా? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా అక్కడ రెండు గ్రామాలది ఒకే పేరు. అదే అల్లిపల్లి. ఈ పేరుతో ఉన్న రెండు ఊళ్లు ఇటు తెలంగాణ రాష్ట్రంలో ఒకటి, అటు ఆంధ్రప్రదేశ్?లో ఒకటి ఉన్నాయి. ఇందులో వింతేముందేలే అనుకుంటున్నారా? ఇక్కడే ఉంది అసలు కథ. ఒకే పేరుతో ఉన్న ఈ రెండు గ్రామాలు పక్కపక్కనే ఉండడమే విశేషం. మరి అల్లిపల్లి గ్రామం ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందాం.వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని అల్లిపల్లి గ్రామం పక్కనే అదే పేరుతో ఉన్న ఊరు ఆంధ్రప్రదేశ్? రాష్ట్రంలోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోనిది. రెండూ పంచాయతీ కేంద్రాలే. అందుకే సమీప గ్రామాల్లోని ప్రజలు ఒక్కోసారి అయోమయానికి గురవుతుంటారు. తెలంగాణలోని అల్లిపల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అఖినేపల్లి పంచాయతీ పరిధిలో ఉండేది. రాష్ట్ర విభజన అనంతరం 2019 స్థానిక ఎన్నికల వేళ ప్రత్యేక పంచాయతీగా అల్లిపల్లి ఏర్పడింది. నాటి, ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో రెండు పర్యాయాలు పంచాయతీ ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమైంది. ఇలాంటి గ్రామాలు చాలా అరుదుగా ఉంటాయి. అలాంటివే ఈ రెండు గ్రామాలు. ప్రతి ప్రాంతానికి ఓ ప్రత్యేకత ఉంటుంది. అలాంటివి ఏదో ఓ సందర్భంలో బయటకు వస్తుంటాయి.

# హైదరాబాద్‌కు లులు మాల్ తరహాలో. అతి పెద్దమాల్ వచ్చేసింది. వాటి కోసం ఎగబడ్డ జనాలు




**హైదరాబాద్** కూకట్‌పల్లి 'లేక్‌షోర్ మాల్' ప్రారంభం రోజున ఉచిత ఆఫర్ల కోసం భారీ రద్దీ నెలకొంది. మొదటి 1000 మందికి ఉచిత కూపన్లు లేదా వోచర్‌లు ఇస్తామని ప్రకటించడంతో.. వందల మంది లోపలికి వెళ్లడానికి ఒక్కసారిగా పరుగులు తీశారు. ఇది దాదాపు తొక్కిసలాట లాంటి పరిస్థితికి దారితీసింది. గతంలో లూలూ మాల్ ప్రారంభంలోనూ ఇలాంటి రద్దీనే ఏర్పడింది. మాల్ ఎక్కడికీ పోదని.. ఉచితాల కోసం పబ్లిక్ సేఫ్టీని విస్మరించవద్దని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ప్రారంభమైన 'లేక్‌షోర్ మాల్' ఓపెనింగ్ రోజున ఊహించని జన సంద్రాన్ని చూసింది. ముఖ్యంగా కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద చాలా రోజులుగా ఈ మాల్ ప్రారంభం కోసం నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అందుకే.. మాల్ తలుపులు తెరుచుకోగానే, వందల మంది ప్రజలు లోపలికి వెళ్లేందుకు ఒక్కసారిగా పరుగులు తీయడం.. దాదాపు తొక్కిసలాట లాంటి పరిస్థితి ఏర్పడటం అందరినీ ఆందోళనకు గురిచేసింది.ఉచిత కూపన్లే ప్రధాన ఆకర్షణ..ఈ భారీ జనసమూహానికి ప్రధాన కారణం మాల్ యాజమాన్యం ప్రకటించిన ప్రత్యేక ఆఫర్ అని తెలుస్తోంది. మాల్ ప్రారంభమైన రోజున లోపలికి వచ్చే మొదటి 1000 మందికి ఉచిత కూపన్లు లేదా డిస్కౌంట్ వోచర్‌లు ఇస్తామని ప్రకటించారు. ఈ ఉచిత బహుమతులను దక్కించుకోవాలనే ఆతృత తోనే, వేలాది మంది ప్రజలు ఉదయం నుంచే మాల్ గేట్ల వద్ద గుమిగూడి, తలుపులు తెరవగానే ఒక్కసారిగా లోపలికి పరుగెత్తారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.గతంలో 'లులు మాల్' అనుభవం..హైదరాబాద్‌లో ఇలాంటి అసాధారణ రద్దీ ఏర్పడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో లూలూ మాల్ ప్రారంభం అయినప్పుడు కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. కూకట్‌పల్లిలోనే లూలూ మాల్ ప్రారంభమైనప్పుడు.. భారీ సంఖ్యలో ప్రజలు రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అంతేకాకుండా.. మాల్ లోపల కూడా గందరగోళం నెలకొంది. కొంతమంది నియంత్రణ కోల్పోయి.. సూపర్‌మార్కెట్ లోని ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటెమ్‌లను పగలగొట్టడం.. తిని పడేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇప్పుడు లేక్‌షోర్ మాల్ ప్రారంభంలో కూడా అలాంటి పరిస్థితే ఏర్పడింది.ఈ ఘటనపై నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా స్పందించారు. 'మాల్ ఎక్కడికీ పోదు, కొన్ని రోజులు ఆగి వెళ్లవచ్చు. ఆ జనాల్లో జాగ్రత్త' అని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. కొంతమంది నెటిజన్లు ఉచిత ఆఫర్ల కోసం జనాలు చూపే ఆతృతపై విమర్శలు చేశారు. ఈ రకమైన రద్దీని ఊహించి.. మాల్ యాజమాన్యం భద్రతా ఏర్పాట్లు సరిగా చేయలేదని, ప్రమాదాలుజరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. కూకట్‌పల్లి వై జంక్షన్ వంటి రద్దీ ప్రాంతంలో ఇలాంటి భారీ మాల్స్ ఓపెన్ అయినప్పుడు ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. మొత్తం మీద.. కొత్తగా వచ్చిన మాల్ హైదరాబాద్ షాపింగ్ మ్యాప్‌లో మరో ఆకర్షణగా నిలిచింది. లేక్‌షోర్ మాల్ లో.. షాపింగ్, గేమింగ్, మూవీస్, ఫుడ్ కోర్ట్ ఇలా సకల సౌకర్యాలతో భారీ విస్తీర్ణంలో ప్రారభం అయింది

# డ్రైనేజీలో బ్యాలెట్ పత్రాలు - రిగ్గింగ్ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్‌ఎస్ నేతలు




**నల్గొండ జిల్లా** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామపంచాయతీకి సంబంధించి బ్యాలెట్ పత్రాలు డ్రైనేజీలో కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. కత్తెర గుర్తుకు ఓటువేసి ఉన్న బ్యాలెట్ పత్రాలు పెద్ద మొత్తంలో మురుగు కాలువలో దర్శనమివ్వడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఈ ఘటనను సీరియస్?గా తీసుకున్న భారత రాష్ట్ర సమితి నేతలు ఎన్నికల అధికారి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రిగ్గింగ్ జరిగిందని భారత రాష్ట్ర సమితి మద్దతుదారు రుద్రారపు భిక్షం అనే వ్యక్తి బ్యాలెట్? పత్రాలను చూపించి ఆరోపించారు. గురువారం వెలువడిన సర్పంచి ఎన్నికల ఫలితాల్లో 455 ఓట్ల తేడాతో ఆయన ఓడిపోయారు.బ్యాలెట్? పేపర్లు డ్రైనేజీలో పడిన ఘటన వివరాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్?రెడ్డి, చిరుమర్తి లింగయ్య వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఓ స్కూల్?లో బ్యాలెట్? పత్రాలు చించి పారేసినట్లు అక్కడి విద్యార్థులు వారికి వివరాలను తెలిపారు. 9వ తరగతి, 10వ తరగతి గదుల్లో కూడా బ్యాలెట్? పత్రాలు లభించినట్లు చెబుతున్నారు. పాఠశాల విద్యార్థులు బ్యాలెట్? పత్రాల గురించి తెలియక వాటిని చించి ఆడుకున్నట్లు చిరుమర్తి లింగయ్య చెప్పారు. బ్యాలెట్? పత్రాలను దగ్గరుండి ఆయన సేకరించారు.కత్తెర గుర్తు మీద పడ్డ ఓట్లే : డ్రైనేజీలో లభించిన బ్యాలెట్? పత్రాలను చూపించిన నకిరేకల్ మాజీ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్ని కత్తెర గుర్తు మీద పడ్డ ఓట్లేనని చెప్పారు. కత్తెర గుర్తుపై పడ్డ బ్యాలెట్? పత్రాలనే బయట పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిపై సీరియల్? నంబర్లు సైతం ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం కమిషనర్? చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాలెట్? పత్రాలపై ఎన్నికల అధికారుల సంతకాలు కూడా ఉన్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్? అభ్యర్థులు రిగ్గింగ్? చేశారు : చిన్నకాపర్తిలో రుద్రారపు భిక్షంపై బీఆర్?ఎస్? మద్దతుతో కత్తెర గుర్తుపై సర్పంచ్?గా పోటీ చేసి ఓడిపోయారని బీఆర్?ఎస్? నేత చిరుమర్తి లింగయ్య తెలిపారు. సాధారణంగా ఎన్నికల ప్రక్రియలో ఓటింగ్ ఒంటిగంట వరకు చేసి 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభిస్తారని అన్నారు. కానీ ఇక్కడ కౌంటింగ్? ప్రక్రియ 3 నుంచి 4 గంటల మధ్య ప్రారంభమైందన్నారు. ఇవే కాకుండా అక్కడున్న బీఆర్?ఎస్? మద్దతుదారులను కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు పంపించారన్నారు. పోలీసుల పహారాలో కాంగ్రెస్ అభ్యర్థులు రిగ్గింగ్? చేశారని ఆరోపించారు. ఇక్కడ వందల బ్యాలెట్? పేపర్లు లభించడమే వారి దుర్మార్గానికి సాక్ష్యమని అన్నారు.అధికారులకు ముందే చెప్పాం : నకిరేకల్? నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా ఓట్ల పోలింగ్? ప్రక్రియ జరుగుతుందని ఆరోపించారు. అన్ని ప్రాంతాల్లో 4 గంటలకే కౌంటింగ్? ప్రారంభించారని తెలిపారు. కారణం ఎంటో అప్పుడు అర్థం కాలేదని ఆలస్యం అవుతుందేమో అనుకున్నట్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో కరెంటు తీసేశారని అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో పోటీ చేసిన అభ్యర్థులను కూడా అక్కడ ఉండనివ్వలేదని అన్నారు. ఈ ఘటన చూసిన తర్వాత చాలా బాధగా ఉందని లింగయ్య అన్నారు. ఇది సీఎం రేవంత్?రెడ్డి, ఇక్కడున్న ఎమ్మెల్యే రౌడీ పరిపాలనగా స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల సంఖ్యలో ఓట్లు ఇలా దుర్మార్గంగా డ్రైనేజీలో వేశారన్నారు. ఇలా అన్యాయం జరుగుతుందని ఎన్నికల కమిషనర్, కలెక్టర్?, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో (శుక్రవారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది.దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది.ఈ ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించనుంది. ఆ తరువాత చర్యలు తీసుకోవాలనే దానిపై ఉన్నతన్యాయస్థానం కీలక




# జేఎన్టీయూలో కీచక ప్రొఫెసర్ గెస్ట్ ఫ్యాకల్టీపై పలుమార్లు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది.అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# రేవంత్, మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ రాచకొండ సీపీ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** సీఎం రేవంత్ రెడ్డి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగనున్న ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫుట్ బాల్ మ్యాచ్ టికెట్లు కూడా హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. రేవంత్, మెస్సీ మ్యాచ్ నేపథ్యంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే ఈవెంట్ ఇది అని అన్నారు. (శనివారం) 7 గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మ్యాచ్ జరుగనుందని.. మ్యాచ్ సందర్భంగా అందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. స్టేడియం దగ్గర పాసులు అమ్మబడవని. ఇప్పటికే ఆన్‌లైన్‌లో పాసులను విక్రయించినట్లు చెప్పారు. పాసులు లేని వారు స్టేడియం వద్దకు రావద్దన్నారు. మెస్సీకి కేటగిరి భద్రత ఏర్పాటు చేశామని.. గ్రీన్ చానెల్ ద్వారా మెస్సీ ప్రయాణం చేస్తారని వెల్లడించారు. మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ ఉంటుందని.. టికెట్స్ లేని వారు ఇంట్లో ఉండి టీవీలో చూడాలని కోరారు. మ్యాచ్‌కు వచ్చే వారు మూడు గంటల ముందే స్టేడియంకు చేరుకోవాలని... ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించమని స్పష్టం చేశారు. మ్యాచ్ కోసం వచ్చే వారు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత వాహనాలు తీసుకురావడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తెలిపారు.వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈవెంట్ సక్సెస్ అవ్వడానికి అందరి సహకారం అవసరమని సీపీ చెప్పారు. ఎవరైనా అనుమతి లేకుండా మెస్సీ ని కలవాలి అని ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 3000 మంది పోలీ సులు మ్యాచ్ కోసం భద్రత విధుల్లో ఉంటా రన్నారు. డ్రోన్ల ద్వారా మ్యాచ్‌ను, భద్రతను పర్య వేక్షిస్తామన్నారు. 450 కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. మఫ్టీలో కూడా అధికారులు ఉంటూ ఎప్పటి కప్పుడు ప్రేక్షకుల కదలికలపై నిఘా పెడతారని వెల్లడించారు. నిషేధిత వస్తువులు స్టేడియం లోపలికి తీసుకు రావద్దన్నారు. మ్యాచ్ చూడటం కోసం వచ్చే మహిళా ప్రేక్షకుల కోసం షి టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.



# రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి



**బీబీనగర్, డిసెంబర్ 12 :** రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండారు శంకర్ గౌడ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారు శంకరయ్యగౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మితే గ్రామ అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ప్రజల కోసం పని చేసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో సీఎంగా కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడం బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు గుంటిమీది భాగ్యమ్మ దయాకర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిశోర్ గౌడ్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అశోక్, సుర్వి బస్వరాజు గౌడ్, శివగోని రంగయ్య, ఒంగరి రమేశ్, బండారి ఆనంద్ గౌడ్, బండారి రాఘవేంద్ర గౌడ్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అంబటి పరశురాం, జిల్లా నాయకులు కుతాడి సురేశ్, హరీశ్, వెంకటేశ్, మనోహర్ పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్:** డివిజన్ల పునర్విభజనకు సంబంధించి జీహెచ్‌ఎంసీకి(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రోజుల్లోనే ఏకంగా 320 వరకు స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. కొత్త హద్దులతో కూడిన పటాలు ఇవ్వకుండా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆహ్వానించడం ఏంటని బీజేపీ, ఎంఐఎంలతో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో బల్దియా అధికారులు ఓ కీలక నిర?యాన్ని తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దుల వివరాలతో పాటు మరికొంత సమాచారాన్ని అందుబాటులోకి ఉంచాలని నిర?యించారు. మరోవైపు కొన్ని డివిజన్ల పేర్లు, హద్దులను మార్చాలని గురువారం ఉన్నతాధికారులు ఏకాభిప్రాయానికొచ్చారు.పునర్విభజన సరిగా కాలేదు : బల్దియా అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను ఏమాత్రం పట్టించుకోకుండా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను విభజించారని, డివిజన్‌కు పక్కనే ఉన్న గగన్‌పహాడ్ గ్రామాన్ని 5 కి.మీ.దూరంలోని రాజేంద్రనగర్ డివిజన్‌లో కలిపారంటూ మైలార్‌దేవ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు ఫిర్యాదు చేశారు. తమ డివిజన్‌లో గతంలో లక్ష జనాభా ఉండేదని, ఇప్పటికీ 70 వేల జనాభాతో ఉంచేశారని, పునర్విభజన సరిగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మీరాలం చెరువుకు దిగువ భాగంలో ఉండే ప్రాంతాలకు, నేషనల్ హైవేకు అవతలి వైపు ఉన్న కాలనీలను కలిపి కిషన్‌బాగ్ డివిజన్‌ను ఏర్పాటు చేశారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ విషయంలో మాత్రం జాతీయ రహదారిని హద్దుగా తీసుకున్నామనే అధికారుల తీరుపై నిరసన చేపడతామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి ప్రాంతాన్ని సులేమాన్‌నగర్ డివిజన్‌లో కలపడంపై స్థానికులు అధికారులపై అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.ఎక్కువ ఫిర్యాదులు పేర్లపైనే : చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లలితాబాగ్ డివిజన్, యాకుత్‌పుర నియోజకవర్గంలోని హరిబౌలి, చార్మినార్ నియోజకవర్గంలోని డివిజన్ల హద్దులు, పేర్లను మార్చాలంటూ ఎంఐఎం నేతల నుంచి బల్దియాకు 18 ఫిర్యాదులందాయి. సికింద్రాబాద్‌లోని అడ్డగుట్ట, ఎల్బీనగర్‌లోని హైకోర్టుకాలనీ, ఉప్పల్‌లోని చక్రిపురం కాలనీల పేర్లను మార్చాలని నేతలు కోరుతున్నారు. దాదాపు 20 డివిజన్లకు 60-80వేలు, కనిష‘ంగా 20వేలు గరిష‘ంగా 80వేల జనాభాతో సరిహద్దులను నిర?యించారు. ఈనెల 16న జీహెచ్‌ఎంసీ పాలకమండలి సమావేశం : డివిజన్లలో కొన్ని ప్రాంతాల విలీనంపై చర్చించేందుకు, కార్పొరేటర్ల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈనెల 16వ తేదీన పాలకమండలి సమావేశం నిర్వహించనున్నారు. కార్పొరేటర్ల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తామని అధికారులు చెబుతున్నారు. డిసెంబరు 17తో అభ్యంతరాలపై గడువు ముగియనుంది. 18న డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని బల్దియా లక్ష్యంగా పెట్టుకుంది.కొత్త డివిజన్లపై అభ్యంతరాలతో వరుస కట్టిన నేతలు : చార్మినార్ జోన్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ సరిగా జరగలేదంటూ అక్బరుద్దీన్ ఒవైసీతోపాటు ఇతర ఎంఐఎం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ బేగ్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, సూచనలు తీసుకోకుండానే హద్దులను నిర?యించారంటూ వారు అభ్యంతరం తెలిపారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే బౌండరీలు తెలుస్తాయని, గూగుల్ పటాలను చూస్తూ ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దులను నిర?యించినట్లయితే సమస్యలు తప్పవని ఓ నేత కమిషనర్‌ను కలిసిన అనంతరం తెలిపారు.



# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**హైదరాబాద్ :** బాగ్ లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు. పాఠశాల సిబ్బంది వైద్య చికిత్స నిమిత్తం కింగ్ కోఠి హాస్పిటల్‌కు తరలించారు.16 మంది విద్యార్థులు కింగ్ కోటి హాస్పిటల్‌కు తరలించగా, మరో ఆరు మందిని నిలోఫర్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, ఈ విషయంపై కింగ్ కోఠి మెడికల్ సూపరింటెండెంట్సంతోష్ స్పందించారు. విద్యార్థులు రాత్రి వారు తిన్న ఆహారం కలుషితం కావడం వల్ల వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు అందరి కండిషన్ స్టేబుల్‌గా ఉందని, పిల్లల ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.




# కేబినెట్ హోదాలపై పిల్ హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఓ జీవో ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది.కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని వివరించారు ఏరోళ్ల శ్రీనివాస్.రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.




# గ్రామాల్లోని అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

**పెన్‌పహాడ్, డిసెంబర్ 12 :** రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెన్‌పహాడ్ మండలం భక్తలాపురం, చీదేళ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు జట్టుకొండ యమున గణేష్, జూలకంటి ప్రమీల వెంకట్ రెడ్డికి మద్ధతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ పాలనలో అన్నీ అమ్మకాలు, అరాచకాలే అన్నారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాబోయే రెండేళ్లు చేస్తారనే నమ్మకం ఎవ్వరికీ లేదు అని, ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు, కేసీఆర్ ఇచ్చిన పథకాలే సక్కగ ఇవ్వలేక సగం ఎగగొట్టారని దుయ్యబట్టారు.ఐదు విడతల రైతు బంధులో ఎంతో మందికి రెండు విడతలే పడ్డట్లు వెల్లడించారు. వడ్లకు బోనస్, తులం బంగారం, మహిళలకు రూ.2,500, పెన్షన్ల పెంపు ఇలా అన్నీ మోసాలే అని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పీకి పందిరేసినట్లే అన్నారు. కేసీఆర్ నిర్మాణాలు చేపట్టి అందరిలో ఆనందం నింపితే. రేవంత్ కూల్చివేతలతో అందర్నీ కన్నీళ్లు పెట్టించిండన్నారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు.. కొట్లాటలే అన్నారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ చిల్లర మూకలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా నిలబడి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చెర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నెమ్మాది కృష్ణ, నెమ్మాది గంగారపు శ్రీను పాల్గొన్నారు



# తెలంగాణకు శుభవార్త చెప్పిన కేంద్రం కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యా ప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకు ంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారు మూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా - చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో కూడా వీటిని విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది.నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం-శ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతా ల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతు ంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పు వంటి కీలక నిర్ణయాలపై కూడా చర్చించారు.



# టీడీపీ నేత సంచలన కామెంట్స్ జగన్ ఏపీ మాఫియా డాన్



**అమరావతి:** 'జగన్ ఆంధ్ర గూండారాజ్ మాత్రమే కాదు... మాఫియా డాన్ కూడా' అని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బోరుగడ్డ అనీల్ రాష్ట్రం కోసమో, దేశం కోసమో పనిచేసిన వ్యక్తి కాదు. కేవలం ఓ రౌడీషీటర్. అలాంటి వ్యక్తిని బెయిల్‌పై జగన్ బయటకు తీసుకొచ్చి అంత ప్రేమ చూపడంలో మర్మం ఏమిటో? తల్లి చెల్లి అని తేడా లేకుండా బూతులు మాట్లాడే వ్యక్తిని బెయిలుపై బయటకు తీసుకురావాల్సిన అవసరం ఏమిటో జగన్ చెప్పాలి' అని రాజేశ్ డిమాండ్ చేశారు.డ్రగ్స్ ముఠాకు జగన్ అండ: మేడారాష్ట్రంలో డ్రగ్స్ ముఠాలను జగన్ పెంచి పోషిస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి విమర్శించారు. '2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు కొండారెడ్డి డ్రగ్స్ కేసులో పట్టుబడితే ఏదో చిన్న పిల్లాడు తెలియక చేశాడని జగన్ మాట్లాడారు. ఆయన డ్రగ్స్ ముఠాలకు ఏ స్థాయిలో సహకరిస్తున్నారో తెలుసుకోవడానికి ఆ మాటలే నిదర్శనం' అని మేడా అన్నారు.

# కడప కొత్త మేయర్‌పై ఫ్లెక్సీల కలకలం



**కడప, డిసెంబర్ 12:** కడప మేయర్‌గా పాకా సురేష్ ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే తొలిరోజే కొత్త మేయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. మేయర్ సురేష్‌కు వ్యతిరేకంగా నగరంలో కొందరు వ్యక్తులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం కలకలం రేపుతోంది. ఫ్లెక్సీలో మేయర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మన కడపకు ఇదేమి కర్మ.. సిగ్గు సిగ్గు అంటూ ఫ్లెక్సీలో రాతలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫ్లెక్సీలు నగరంలో చర్చనీయాంశంగా మారాయి.అంతేకాకుండా.. తన సొంత ఇంటి పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి సురేష్ గండి కొట్టారంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జగన్ ప్రభుత్వంలో కార్పొరేటర్‌గా ఉండి 1.లక్షా 26 వేలు పైచిలుకు ఇంటి పన్ను చెల్లించకుండా ఎగ్గొట్టారంటూ ఫ్లెక్సీలో రాశారు. అయితే ఈ ఫ్లెక్సీలపై మేయర్ అనుచరులు తీవ్ర ఆగ్రహం, అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే నగరంలో వెలసిన ఫ్లెక్సీలను మేయర్ అనుచరులు తీసివేశారు. అసలు ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారనే దానిపై ఆరా తీస్తున్నారు.కాగా.. నిన్న కడప కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో మేయర్‌గా పాకా సురేష్‌ను వైసీపీ కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక జరుగగా.. మేయర్ అభ్యర్థిగా పాకా సురేష్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాకా సురేష్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.

# దామినేడులో శాప్‌కు భారీగా భూమి కేటాయింపు



**తిరుపతి,డిసెంబర్ 12:** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. తిరుపతిలోని దామినేడు వద్ద ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)కు 28.37 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిలో క్రీడ అభివృద్ధికి భూమిని కేటాయించాలని గతంలో సీఎం చంద్రబాబుని శాప్ చైర్మన్ రవి నాయుడు కోరిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. అతి త్వరలోనే స్పోర్ట్స్ సిటీని నిర్మణానికి శ్రీకారం చేపడతామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సిటీకి భూమిని కేటాయించినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు క్యాబినెట్ సభ్యులకు రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో భారీ పేలుడు



**విశాఖపట్నం (గాజువాక), డిసెంబరు12:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని డంప్‌యార్డులో (శుక్రవారం) భారీ పేలుడు సంభవించింది. (లేడర్ రిపేర్ షాప్) డిపార్ట్‌మెంట్‌లో మంటలు వ్యాపించాయి. డిపార్ట్‌మెంట్‌లో హార్ట్‌మెటల్ వంపడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. పేలుడు ధాటికి భారీగా శబ్దం వచ్చింది. భారీ పేలుడుతో పరుగులు తీశారు కార్మికులు.ఈ ఘటనతో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యాజమాన్యం వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కార్మికులను దూరంగా యాజమాన్యం పంపించి వేసింది. మంటలు వెంటనే ఫైర్ సిబ్బంది ఆర్పి వేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

# జగన్ హయాంలోనే రథాలు తగలబెట్టడం, దేవాలయాలపై దాడులు

**ఢిల్లీ, డిసెంబరు12:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి 2024 వరకు హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యంమేలిందని ధ్వజమెత్తారు.అందుకు నిదర్శనం రథాలు తగలబెట్టడం , హిందూ దేవాలయపై దాడి చేయడమని చెప్పుకొచ్చారు. ఆలయాన్ని అడ్డంపెట్టుకుని అపచారాలు, అవినీతికి పాల్పడ్డారని ఫైర్ అయ్యారు.ధనార్జన క్షేత్రంగా మార్చారు.జగన్ హయాంలో ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చారని ఆరోపించారు. ధర్మకర్త మండలి, అధ్యక్షులు, అధికారులు స్వామి వారి పవిత్రను దెబ్బతీశారని విమర్శలు చేశారు. తమ ప్రభుత్వంలో తిరుమల వేంకటేశ్వర స్వామివారి ప్రసాదం లడ్డూని భక్తులందరూ ఎంతో సంతోషంగా తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూపైన పొరలు వచ్చేవని... సరిగా రాకపోవడం వాసన వచ్చేదని తెలిపారు. ఈ అంశాన్ని గతంలో టీటీడీ చైర్మన్‌కి చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు.చిన్న దొంగతనమా..?'అపచారం,అవినీతి అక్రమాలకు టీటీడీని గత వైసీపీ పాలకులు వాడుకున్నారు. రవికిరణ్ అనే అతను పరకామణి (డాలర్లు) దొంగలిస్తే చిన్న దొంగతనమని జగన్



అంటున్నారు... అసలు ఆయనకు బుద్ధి ఉందా..?. అదే ఆయన దేవుడు దగ్గర జరిగి ఉంటే ఇలానే స్పందించే వారా..?. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణకు ఆదేశిస్తే పోలీసు అధికారులను ఒత్తిడికి గురి చేశారాని చెబుతున్నారు. ఏవీఎస్ఓ అధికారి సతీశ్ కుమార్ మ ృతిచెందిన విధానం అందరూ చూశారు. టీటీడీలో దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తి నుంచి జగన్ రెడ్డి రూ.14 కోట్ల ఆస్తులను రాయించుకున్నామని చెప్పారు. దొంగతనాన్ని, గిఫ్టుగా చేశారు . కరుణాకర్ రెడ్డి నేను ఉప్పు, నిప్పు అని చెబుతుంటారు..... ఆరోజు ఎందుకు ప్రశ్నించలేదు. నిందితుడు రవికుమార్ ఒక నెల ముందే తన ఆస్తులను టీటీడీకి రాసిస్తామని చెప్పారు . ధార్మిక క్షేత్రంలో దాపరికాలు చేశారు. విజువల్స్ ఎక్కడ..?' రవికుమార్ డాలర్లను దొంగలించిన సమయంలో విజువల్స్ ఎక్కడికి వెళ్లాయి. ఆ విజువల్స్ ఏమయ్యాయి జగన్ రెడ్డి. వీడియో ఏమైందనే దానిపై నేను హైకోర్టులో పిటిషన్ కూడా నమోదు చేశాను. ఈ సందరరేగా జగన్ రెడ్డిని మూడు ప్రశ్నలు అడుగుతున్నాను. పోలీసుల నుంచి ఒత్తిడి వచ్చిందని చెప్పారు, ఎవరా పోలీసులు.. ?. గత పాలనలో ఐపీసీ సెక్షన్లు నడవలేదు. వేంకటేశ్వర స్వామి భక్తులు ఎవరు ఆందోళన చెందొద్దు. గత ప్రభుత్వం చేసిన తప్పు ను సరిదిద్దుకుంటూ తాము ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో భక్తులందరూ సంతోషంగా స్వామివారి దర్శనం చేసుకోవాలి'.

# మహిళా అంధ క్రికెటర్ల విజయం దేశానికే గర్వకారణం: డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. (శుక్రవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల



ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారికి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖకు 5 లక్షల ఐటీ ఉద్యోగాలే లక్ష్యం

**విశాఖపట్నం, డిసెంబర్ 12:** అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టడం చారిత్రాత్మక మైలురాయి అని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు విశాఖలో కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీల శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలుగా మారతాయన్నారు. 2025 దావోస్‌లో కలిసి కాగ్నిజెంట్‌ను విశాఖకు ఆహ్వానించామని.. ఇప్పుడు మళ్లీ దావోస్‌కు వెళ్లకము ందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపారు. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిందని అన్నారు.ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చామని.. ఆ మేరకే వారికి భూమి ఇచ్చామని వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం అని.. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుందని.. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా




ఈ ప్రాంత అభివృద్ధిని మారుస్తుందని పేర్కొన్నారు. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నామన్నారు.ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోందని మంత్రి తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లీహిల్స్ చెక్ పోస్టు ఉండేదని... ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉందన్నారు. తమ ముఖ్యమంత్రి ఓ జీపీఎస్ అని.. నిరంతరం అందరినీ అభివృద్ధి వెంట పరుగులు పెట్టిస్తారని అన్నారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పామని... ఇప్పుడు కాగ్నిజెంట్‌కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సూచించారు. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధిబా టలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని అన్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# అమరావతి ఏపీ అధికారిక రాజధాని కేంద్రానికి ప్రభుత్వం లేఖ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేసిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమరావతి పనుల్లో జోరు పెరిగింది. అనుమతులు నిధులు కేటాయిస్తున్నారు. ఏపీ రాజధాని నిర్మాణానికి కేంద్ర సహాయం కూడా కోరుతున్నారు. అయితే అమరావతికి ఇంకా చట్టబద్ధత రాలేదు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో లేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణ చేయాలని తాజాగా కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసింది. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉంటుందని.. ఈ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో సవరణ చేయాలని కోరారు.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే ఎప్పటి నుంచి దాన్ని అమల్లోకి తెచ్చినట్లో చెప్పాలని, ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ కేంద్ర హెూం శాఖ ఇటీవల.. ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పష్టత ఇస్తూ తాజాగా చీఫ్ సెక్రటరీ కేంద్రానికి లేఖ రాశారు. 2024 జూన్ 2 నుంచి అమరావతి.. ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా ఉంటున్నట్లు..



ఆ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో మార్పులు చేయాలని కోరారు. దీని ఆధారంగా కేంద్ర హెూం శాఖ కేబినెట్ నోట్ తయారుచేసిందని తెలుస్తోంది. అనతంరం దాన్ని కేబినెట్ ముందుకు తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఈ నెల చివరి నాటికి కేంద్ర మంత్రివర్గం దీనికి ఆమోదం తెలపనున్నట్లు.. 2026 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పునర్విభజన బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చే అవకాశం ఉంది.మరోవైపు, 2019%-%2024 మధ్య వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కాగా, అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)ను సవరించాల్సి ఉండగా.. దీనికి న్యాయ శాఖ ఆమోదం లభించింది. అయితే శీతకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టను న్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమాఎ శంలో ఆమోదం పొందాలి. అనంతరం పార్లమెం టు కూడా ఆమోద ముద్ర వేస్తే.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. కాగా, దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావ డానికి వేగంగా అడుగులు పడుతున్నాయి.

# 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు

**తిరుమల :** టీటీడీ ఆలయాలలో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాద వితరణ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టింది. అన్నప్రసాద వితరణకు ఇప్పటికే ఆలయ ఈవో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. అన్నప్రసా దం వితరణ, తయారీకి ధార్మిక సంస్థలు, మఠాలు ముందుకు వచ్చే వారితో అవగాహన చేసేందుకు చర్యలు తీసుకుంది . మొత్తం 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాదం పంపిణీకి త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. తిరుమల శ్రీవారి భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందించేందుకు 1985 ఏప్రిల్ 6న టీటీడీ ప్రారంభించింది. మొదట తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం



కాంప్లెక్స్‌లో అన్నదానం జరుగగా 2011 నుంచి తిరుమలలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసాదం అందిస్తున్నారు. నవంబర్ 15 నాటికి రూ. 2,316 కోట్లు ఈ ట్రస్ట్ కు డిపాజిట్‌గా జమ అయ్యాయి.ప్రస్తుతం తిరుమలలోని శ్రీ మాతృశ్రీ అన్నప్రసాద వితరణ కేంద్రంతో పాటు, రాంబగీచ బస్టాండు, ఏఎంసీ, సీఆర్‌వో, పీఏసీ-1 వద్ద ఫుడ్ కౌంటర్లు, పీఏసీ 2, పీఏసీ -4, పీఏసీ 5 హాల్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -1, 2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణ గిరి షెడ్స్, బయటి క్యూ లైన్స్ లలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. తిరుమలలో సాధారణ రోజుల్లో 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది, వారాంతపు రోజులలో రోజుకు 2 లక్షల నుంచి 2.10 లక్షల స్వీకరిస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఒకే వేదికపైకి అమిత్ షా , మోహన్ భగవత్



**న్యూ ఢిల్లీ :**కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయం సంచాలక్ మోహన్ భగవత్ ఒకే వేదికపై కలుసుకోబోతున్నారు. శుక్రవారం(డిసెంబర్ 12) ఇద్దరు నేతలు అండమాన్ నికోబార్ దీవులను సందర్శించనున్నారు. అండమాన్‌లోని విజయపురంలో వీడీ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇద్దరు నేతలు సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించే కార్యక్రమ ంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సావర్కర్ పై రూపొందించిన ఒక పాటను ఇదరు కలిసి విడుదల చేస్తారు.డిసెంబర్ 12 రాత్రి లేదా డిసెంబర్ 13 ఉదయం అమిత్ షా దీవులకు వస్తారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 13 సాయంత్రం విజయపురంలోని ఐటీఎఫ్ మైదానంలో జరిగే బహిరంగ ర్యాలీలో మోహన్ భగవత్ ప్రసంగించే అవకాశం ఉంది.అమిత్ షా ు మోహన్ భగవత్ పర్యటన నేపథ్యంలో అండమాన్ నికోబార్ దీవుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సర్ సంఘ్‌చాలక్‌గా మోహన్ భగవత్ ఈ ద్వీపసమూహానికి ఇది మొదటి పర్యటన అవుతుంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సర్కార్యవాహుడిగా భగవత్ అండమాన్ %--% నికోబార్ దీవులను సందర్శించారు. కాగా, ఇది అమిత్ షా రెండవ పర్యటన అవుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని జనవరి 2023లో అమిత్ షా సందర్శించారు. నిజానికి, వీర్ సావర్కర్ ప్రసిద్ధ కవిత "సాగ్ర ప్రాణ తల్మాల" (ఓ మహాసముద్రమా, నా ఆత్మ ఆరాటపడు తోంది, నన్ను మాత ృభూమికి తీసుకెళ్లు) రచన 116వ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకుని మహారాష్ట్ర లోని ఒక ప్రముఖ వ్యాపార బ ృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సావర్కర్ ఈ కవితను 1909లో రాశారు. బ్రిటిష్ వారు ఆయనను 1911లో పోర్ట్ బ్లెయిర్ (ప్రస్తుతం శ్రీ విజయపురం అని పిలుస్తారు)లోని సెల్యులార్ జైలులో బంధించారు.

# ఒక్క సిగరెట్ తాగితే ఏమీ అయిపోదు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ పరిసరాల్లో టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ సిగరెట్ తాగారని బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో ఈ వార్త వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సౌగతా రాయ్ స్పందించారు. దిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. శు క్రవారం ఆయన పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్ చేశారు."దేశ రాజధాని దిల్లీలో నెలకొన్న కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సభ లోపల సిగరెట్లు తాగడంపై నిషేధం ఉంది. కానీ, సభ వెలుపల బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దిల్లీలో కాలుష్యం అత్యధిక స్థాయిలో ఉంది. ఇలాంటి ఆరోపణలు చేయడం మానేసి, వాయు కాలుష్యం దృష్టి పెట్టాలి. ఒక్క సిగరెట్ తాగడం వల్ల కాలుష్యమేమీ పెరిగిపోదు" అని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ వ్యాఖ్యానించారు.గురువారం పార్లమెంట్ వెలుపల ధూమపానం చేస్తూ కనిపించారు టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్. అప్పుడు ఆయన్ను కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, గిరిరాజ్ సింగ్ నిలదీశారు. ప్రజా ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సిగరెట్ తాగడాన్ని ప్రశ్నించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో సౌగతా రాయ్ తన ఎడమ చేతిలో సిగరెట్ పట్టుకుని కనిపించారు. తనను తాను సమర్థించుకుంటూ, బహిరంగ ప్రదేశంలోనే ధూమపానం చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ భవనం లోపల ధూమపానం చేయట్లేదని అన్నారు.

# ఇండిగో సంక్షోభం- నలుగురు అధికారులు సస్పెండ్



**న్యూ ఢిల్లీ :**దేశీయ విమానయాన రంగంలో తీవ్ర గందరగోళానికి కారణమైన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే చర్యలు కూడా ప్రారంభించింది. తాజాగా నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసింది.పర్యవేక్షణలో లోపాల వల్లే ఇండిగోలో సంక్షోభం తలెత్తినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సంక్షోభం తలెత్తడానికి వీరు విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణమని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.డీజీసీఏలో కీలక స్థానంలో ఉండే పని విమాన సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించడం, పైలట్ల శిక్షణ, సర్టిఫికేషన్, భద్రతా ప్రమాణాల అమలు, ఆపరేషనల్ ఆడిట్ల వంటి కీలక అంశాలను పరిశీలించడం. ఇండిగోలో కొనసాగుతున్న పెద్ద ఎత్తున రద్దుల విషయంలో వీరి పాత్రపై ప్రశ్నలు తలెత్తడంతో సస్పెండ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.ప్రయాణికుల తంటాలు!శుక్రవారం ఒక్కరోజే బెంగళూరు విమానాశ్రయం నుంచి ఇండిగో 54 విమానాలను రద్దు చేసింది. వీటిలో 31 అరైవల్స్, 23 డిపార్చర్లు ఉన్నాయి. గురువారం అయితే దిల్లీ, బెంగళూరు నుంచి 200కు పైగా విమానాలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ వరుస రద్దులతో ప్రయాణికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటూ కౌంటర్ల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమానాల ఆలస్యం, చివర్లో ఆకస్మిక రద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం వల్ల వేలాది మంది గంటల తరబడి ఎయిర్‌పో ర్టుల్లోనే గడపాల్సి వస్తోంది. కుటుంబాలతో ప్రయాణిస్తున్న వారికి, విదేశీ కనెక్టింగ్ ఫ్లైట్ ఉన్నవారికి, అత్యవసర ప్రయాణాలు ప్లాన్ చేసినవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి.డీజీసీఏ విచారణ వేగవంతంఇండి గోలోని సమస్యలపై డీజీసీఏ ఇప్పటికే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం ఇండిగో %జజూూ% పిటర్ ఎల్బర్స్ విచారణ ప్యానెల్ ముందు హాజరయ్యా రు. అయితే వివరాలు పూర్తిగా ఇవ్వలేదన్న కారణంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మళ్లీ హాజరుకావాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఇసిడ్రే పోర్కెరాస్ కూడా విచారణకు హాజరు కానున్నారు. ఇంతవరకు పరిస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం డీజీసీఏ అధికారులు ఇండిగో హెడ్‌క్వార్టర్స్‌లోనే బస చేస్తూ రికార్డులు, రోజువారీ , సిబ్బంది ప్లానింగ్, డ్యూటీ రోస్టర్లు అంశాలను పరిశీలిస్తున్నారు

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత
## - ప్రధాని, రాష్ట్రపతి సంతాపం



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్?సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మహారాష్ట్ర లాతూర్?లోని తన స్వగ ృహంలో తుదిశ్వాస విడిచారు. పాటిల్ మ ృతి పట్ల ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం తెలిపారు. ఆయనకు కుమారుడు శైలేష్ పాటిల్, కుమార్తె ఉన్నారు. శివరాజ్ పాటిల్ కోడలు అర్చన ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. శివరాజ్ పాటిల్ పంచమశాలి లింగాయత్ వర్గానికి చెందినవారు. 1963లో విజయ పాటిల్‌తో ఆయన వివాహం జరిగింది.శివరాజ్ పాటిల్ 1935 అక్టోబర్ 12న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ( ప్రస్తుత మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతం) లాతూర్ జిల్లాలోని చకూర్ గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ముంబై వెళ్లి, బాంబే యూనివర్సి టీలో న్యాయశాస్త్రం చదివారు.1967లో రాజకీయాల్లో కి1967లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన అడుగుపెట్టారు. 1972 నుంచి 1980 వరకు రెండు పర్యాయాలు లాతూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సహాయమంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, స్పీకర్ వంటి అనేక పదవులను నిర్వహించారు. 1980లో లాతూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 వరకు ఏకధాటిగా ఏడు లోక్‌సభ ఎన్నికల్లో (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) విజయం సాధించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి రూపతాయ్ పాటిల్ నిలంగేకర్ చేతిలో ఓటమి పాలయ్యారు.ప్రధాని రేసులోవాస్త వానికి 2004 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో అత్యంత కీలకమైన హోం మంత్రి పదవి దక్కింది. జూలై 2004లో ఆయన రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోకుండా ఉంటే ప్రధాన మంత్రి అయ్యే వారని అప్పట్లో చర్చ జరిగింది.ఇందిరా గాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా, వాణిజ్య శాఖ స్వతంత్ర బాధ్యతలను నిర్వహించారు. ఆ తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, అణు శక్తి, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, మహాసముద్రాల అభివ ృద్ధి వంటి శాఖల్లో కూడా పనిచేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో పర్సనల్, రక్షణ ఉత్పత్తుల మంత్రిగా, తరువాత పౌర విమానయానం, పర్యాటక శాఖల స్వతంత్ర బాధ్యతలు కూడా నిర్వహించారు.పాటిల్ హయాంలోనే ముంబై దాడులు- అందుకే రాజీనామా2008లో ముంబై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాటిల్ హోంమంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో పదవికి రాజీనామా చేశారు. అలాగే, పశ్చిమ బెంగాల్ నందిగ్రామ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరిం చడానికి కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను పంపడంలో ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆ సమయ ంలో నందిగ్రామ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో అనేకమంది మరణించారు. 2022లో ఒక కార్యక్రమంలో ఆయన భగవద్గీతను జిహాద్‌తో పోల్చడం ద్వారా తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన దానిపై వివరణ కూడా ఇచ్చారు.

# రాహుల్ సమావేశానికి శశిథరూర్ గైర్హాజరు



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే.. ప్రధాని మోదీ, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. తాజాగా థరూర్ మరోసారి వార్తల్లో నిలిచారు.ఇవాళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన పార్టీ సమావేశానికి థరూర్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ శీతాకాల సమావేశాలు వచ్చే వారం ముగియనున్న నేపథ్యంలో పార్టీ పనితీరును సమీక్షించేందుకు, సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో సమావేశం నిర్వహించారు. దిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%--%ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ముఖ్యమైన భేటీకి థరూర్ హాజరు కాలేదు. ప్రస్తుతం తాను కోల్‌కతాలో ఉన్నట్లు థరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇలా పార్టీ కీలక భేటీలకు థరూర్ హాజరు కాకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. నవంబర్ 30న సోనియా గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, నవంబర్ 18న ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరిగిన భేటీకి కూడా ఆయన హాజరు కాలేదు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
## జనగణనకు నిధుల కేటాయింపు




**న్యూ ఢిల్లీ :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి.బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

# సీఎం మార్పు ఊహాగానాల వేళ విందు రాజకీయాలు



**కర్ణాటక:** రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. గత కొన్ని రోజులుగా కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు ఊపందుకున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాల వేళ విందు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవలే సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ ఒకరింటికి ఒకరు వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ () డిన్నర్ పార్టీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.బేలాలో పార్టీ నేత ప్రవీణ్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో గురువారం రాత్రి జరిగిన ఈ విందు భేటీలో దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ), పలువురు మంత్రులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. అంతకుముందు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల వేళ సీఎం, డిప్యూటీ సీఎం ఇలా వేర్వేరు డిన్నర్ మీట్‌లు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

# గోవా నైట్‌క్లబ్ విషాదం మరవకముందే
## ఒడిశా బార్‌లో భారీ అగ్నిప్రమాదం



**గోవా :**నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని భువనేశ్వర్)లోని ఓ బార్‌లో శు క్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటల తీవ్రత పెరిగి.. ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గుర య్యారు.నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న సత్యవిహార్ ప్రాంతంలో శుక్రవారం ఉద యం ఈ ఘటన చోటు చేసుకుంది. మం టలు పెద్ద ఎత్తున ఎగసిప డుతుండటంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అంది ంచారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు సమీప భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో 25 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన మరకవముందే ఇప్పుడు ఒడిశా బార్‌లో ప్రమాదం ఆందోళన కలిగిస్తోంది.

# జనజీవన స్రవంతిలోకి మరో
## 10 మంది నక్సలైట్‌లు

ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు పూనుకున్నప్పటి నుంచి ఎంతో మంది నక్సలైట్‌లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. అదేవిధంగా భారీ సంఖ్యలో నక్సల్స్ విడతల వారీగా లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో మరో 10 మంది నక్సైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.ఈ విషయాన్ని బస్తర్ ఐజీ పీ సుందర్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. బస్తర్ రీజియన్‌లో నక్సలిజాన్ని రూపుమాపి, అభివృద్ధికి బాటలు వేయడం కోసం తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం భద్రతా బలగాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్నాయని అన్నారు. ఫలితంగా పెద్ద సంఖ్యలో నక్సలైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు.ఇవాళ కూడా 10 మంది నక్సలైట్‌లు ఆయుధాలతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. శుక్రవారం లొంగిపోయిన 10 మంది నక్సలైట్‌లపై రూ.33 లక్షల రివార్డులు ఉన్నాయని చెప్పారు.

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశు ధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో




విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవురు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది.



దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

## కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా

**న్యూఢిల్లీ,డిసెంబర్12:** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళు ముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్ట్రీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో



పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయ డం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

**ముంబై,డిసెంబర్12:** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా



సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# కొనసాగుతున్న కర్నాటకం

## - ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ్

**బెంగళూరు,డిసెంబర్12:** కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు.



# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

## • పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

**కర్నూలు,డిసెంబర్12:** వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పిం చాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి లకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపా రు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవి స్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్టాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమా జాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరిం చారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచే యాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెం బ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు.



పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళా నికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమా జాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తా మని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతు ందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సూపర్ స్టార్ రజినీకాంత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర రజనీకాంత్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటాద్రి యాదవ్ పోలా



**రేణిగుంట డిసెంబర్ 12**స్థానిక రేణిగుంట మండలం వెంకటాపురం గ్రామంలో విద్యార్థులతో కలిసి రజనీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన రజనీకాంత్ రాష్ట్ర ఫ్యాన్సా అసోసియేషన్ అధ్యక్షులు పూల వెంకటాద్రి యాదవ్ ఈ కార్యక్రమంలో వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ రజనీకాంత్ భారత దేశంలోనే సినీ ప్రపంచంలోని నటుడు ఏ పాత్ర అయినా అవలేలేక నటించగలడు ఒక సామాన్య మధ్యతరగతి నుంచి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు మహానటుడు రజనీకాంత్ ఆయన్ని ఇన్స్పైర్ గా తీసుకుని విద్యార్థులందరూ అంత ఎత్తుకు ఎదగాలి తమ తమ స్థాయిలో రజనీకాంత్ ఒక క్రమశిక్షణ కలిగిన వ్యక్తి ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి ప్రపంచవ్యాప్తంగా అనేక కోట్ల మంది కలిగిన ఫ్యాన్స్ కలిగిన నటుడు రజినీకాంత్ సినీ ప్రపంచంలో ప్రముఖ దిగ్గజం ఆయనకు ఆ భగవంతుడు వెంకయ్య స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పలువురు రజనీకాంత్ ఫ్యాన్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు మీ వెంకటాద్రి యాదవ్ ఆంధ్ర రాష్ట్ర రజనీకాంత్ అభిమాన సంఘం అధ్యక్షులు

## అగాపే ఆశ్రమంలో అన్నదానం.



**యాడికి డిసెంబర్ 12**యాడికి మండలం, కమలపాడురోడ్డు, రాఘవేంద్రకాలనీ లో ఉన్నఆగాపే ఆశ్రమంలో చింతకుంటజాకబ్ భార్యసరోజమ్మ వీరిద్దరిజ్ఞాపకార్థమై ఆశ్రమంలో అన్నదానంఏర్పాటు చేశారు. చింతకుంట సరోజమ్మ వర్ధంతి సందర్భంగా వారి కొడుకులు ప్రభుదాస్, దేవదాస్, ఇమ్మానుయేల్,కూతుర్లు సుభాషిని,వసుంధర మరియు కోడలు, అల్లుళ్ళు,మనవళ్ళు, మనవరాళ్ళువీరి కుటుంబం అంతా వారితల్లిదండ్రుల జ్ఞాపకార్థ నిమిత్తమై అగాపే ఆశ్రమంలో భోజనాలు నిర్వహించాలని ఆశ కలిగి వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. వారి కుటుంబ ఆదరణ కొరకై ఆశ్రమంలో నివాళులర్పించారు. అన్నదానం చేసినందుకు ఆశ్రమం ఫౌండరు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న ధర్మతేజ

**నాయకులు, అభిమానులతో కలసి అఖండ 2 తాండవం సినిమా చూసిన ధర్మతేజ**





**కళ్యాణదుర్గం డిసెంబర్ 12 :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తన పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానుల కోసం నేటి ఉదయం నాటసింహ, నటవిశ్వరూపం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 తాండవం సినిమా ఒక షో మొత్తం కేటాయించారు..ఎమ్మెల్యే సూచనలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ థియేటర్ కు చేరుకోగా యాజమాన్యం ఘన స్వాగతం పలికి అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి అనంతరం అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలసి సినిమా వీక్షించారు..

## అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఆహ్వానం...




**రేణిగుంట డిసెంబర్ 12** రేణిగుంట మండలంలోని మర్రి గుంట సర్కిల్లో ఈనెల 14 వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రిక అందించారు. శుక్రవారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, బిజెపి సీనియర్ నాయకులు చేరుకొని రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగ్యరాజ్, గౌరవ అధ్యక్షుడు రఘునాథ్, ఇతర అసోసియేషన్ సభ్యులకు ఆహ్వాన పత్రికను అందించి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**రామాపురం డిసెంబర్ 12** విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసు కోవాలని... రామాపురం మండలం లోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యా యులను ఆదేశించారు.విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నప్పుడు రాసుకున్న నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసుకుంటున్న నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సరిగా రాసుకుం టున్నారా లేదా అనే అంశంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న నీటి వసతి, పాఠశాలలో పారిశుధ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తగు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తుండగా స్వయంగా తనిఖీ చేశారు

## పెనుగంచిప్రోలు మండలంలో రోడ్ల పరస్థితి అధ్వానం సంవత్సరకాలంగా ఇదే దుస్థితిలో రోడ్లు ఈ రోడ్లు కాస్త పట్టించుకోండి సారో అంటూఅధికారులకు ప్రజలు ప్రయాణికుల మొర



**ఎన్టీఆర్ జిల్లా** పెనుగంచిప్రోలు మండలంలో సంవత్సరం పైబడి పాడైపోయి ఉన్న అద్వానంగా ఉంన పెనుగంచిప్రోలు మండల పరిధిలోని వివిధ రోడ్లు త్వరలో 2026 లో పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారు తిరుణాల మహోత్సవం కార్యక్రమం ఉన్నది అయినా రోడ్లు అద్వానంగా ఉన్నాయి ఉన్నత అధికారులు కానీ ఆర్ఎంపి వారు గాని గ్రామాలకు సంబంధించిన వివిధ పదవుల్లో ఉన్న నాయకులు గాని పట్టించుకోని వైనం ఎందుకనగా మాకెందుకులే అని వదిలేశారు కానీ గ్రామ స్వేచ్ఛ గ్రామంలో అభివృద్ధిని పట్టించుకోవటం లేదు ఇకనైనా కళ్ళు తెరిచి గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు ఇప్పటికైనా సరే కళ్ళు తెరిచి స్థానిక ఎమ్మెల్యే దృష్టిలో గాని గ్రామ నాయకులు పెట్టాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు అదేవిధం గా గ్రామాలలో ఉన్న పరిస్థితిగుమ్మడిదుర్రు నుండి అనిగండ్లపాడు మీదుగా పెట్రోల్ బంక్ వరకు, అలాగే పెనుగంచిప్రోలు నుండి వేమవరం వెళ్లేదారిలో కాలువ కట్ట నుండి వేమవరం వరకు, ముచింతల రోడ్డు, ముళ్లపాడు రోడ్ల దుస్థితిని గూర్చిఅధికారులు మర్చిపోయారేమో అనిపిస్తుంది.గత సంవత్సరం వరదల సమయంలో వచ్చిన వరద ప్రవాహానికి రోడ్లన్నీ తీవ్రంగా కొట్టుకొని పోయాయి. అయితే వాటికి తాత్కాలికంగా వాహనాలు తిరిగేలా మట్టి రోడ్లను ఏర్పాటు చేశారు కానీ నిత్యము ఈ రోడ్లపై ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో కొన్ని చోట్ల అయితే అడుగు లోతు గుంటలు పడి నాలుగు చక్రాల వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రాణ సంకటంగా మారింది. అయితే మళ్ళీ ఈ సంవత్సరం వచ్చిన వరదకు ఆ రోడ్లు ఇంకాస్త పాడైపోయి ఈ పరిస్థితి ఇంకాస్త ఎక్కువైంది నిత్యము రద్దిగా ఉండే ఈ రోడ్లపై ప్రయాణికులు ఇంత ఇబ్బందిపడుతున్న ఇంతకాలంగా ఈ రోడ్లు మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంపై ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ఎందుకు నిర్లక్ష్యానికి గురవు తున్నాయా అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులు కొరకై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నిధులను నియోజకవర్గంలోని రెండు రోడ్ల నిర్మాణాల కొరకు ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూనే వాటితో పాటు నిత్యం రద్దీగా ఉంటూ ప్రాణ సంకటంగా మారిన పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు, ముచింతల గుమ్మడిదూరు అనిగండ్లపాడు రోడ్డు అలాగె పెనుగంచిప్రోలు పాత వేమవరం రోడ్లపై కూడా దృష్టిని సారించాలని అధికారులను ప్రయాణికులు బలంగా కోరుతున్నారు

# ఉపాధి' ఉసురు తీస్తున్న ఎన్డిఏ

**అనంతపురం :**స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసిం చిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అబివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు.2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే - ఒక ఆయాను ఏర్పాటు చేయాలి.ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది.

గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి.ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది.ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే- నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

# ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు జిల్లా :** ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమాల కేసుల్లో ఉత్తర ప్రదేశ్ మొదటిస్థాన నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ.ఏలూరు ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధాన దేశవ్యాప్తంగా రసాయన ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వ, దారి మళ్లించడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరాలో అక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఎరువు ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన కేసులు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ లలో నమోదు అయినట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చెప్పిన మంత్రి,అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్- నవంబర్ మధ్య దేశవ్యాప్తంగా 12,814 మంది ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వటంతోపాటు 5,835 డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు, 649 కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లో అత్యధికంగా 3,018 ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాదిలో మొత్తంగా 105 ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు, 15 మంది డీలర్లపై FIR నమోదు అయిందని, 11 మంది డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పంటకాలం ప్రారంభానికి ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి రాష్ట్రాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల సరఫరా వ్యవస్థను ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ ఈ ఎఫ్ఎంఎస్ మేనేజ్మెంట్ సిస్టం ఈ ఎఫ్ఎంఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అక్రమార్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించరు.

## గ్రామీణ, జాతీయ రహదారుల నిర్మాణం వాజ్ పేయ్ హాయంలోనే.. ఎమ్మెల్యే అమిలినేని

**అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో మంత్రులు, ఎంపీలు సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని**





**కళ్యాణదుర్గం డిసెంబర్ 12 :**అటల్ బీహారి వాజ్ పేయ్ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లోనే గ్రామీణ రహదారులు, జాతీయ రహదారుల నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారత్యంలో పెద్ద ఎత్తున నిర్మించారని అంతటి గొప్ప వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయ్ శత జయంతి డిసెంబర్ 25న జరుగుతుండటం, శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని గుత్తి రోడ్డులో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం గొప్ప అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం అని ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

# తాండూరులో దౌర్జన్యాలు బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

- కాంగ్రెస్ లో చేరాలని సర్పంచులు, వార్డు సభ్యులకు బెదిరింపులు
- బిఆర్ఎస్ గెలిచిన స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని చెప్పుకోవడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల జోలికొస్తూ ఊరుకునేది లేదు
- జడ్పిటిసి ఎన్నికల్లో లెక్కలు తేల్చుకుందామని సవాల్ విసిరిన
- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



పరిగి : తాండూరు లో కాంగ్రెస్ పార్టీ ఆరాచక.. దౌర్జన్యం.. బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. నీ దౌర్జన్యాలకు బెదిరింపులకు భయపడేది లేదు ఖబర్దార్ కాంగ్రెస్ అని హెచ్చరించిన తాండూర్, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ బెదిరింపు, ఆరాచకాలు, దౌర్జన్య రాజకీయాలు పాల్పడుతోందని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు సర్పంచులు. ఉప సర్పంచులను బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని మండిపడ్డారు.
ఇష్టం లేకపోయిన భయభ్రాంతులకు గురిచేసి, సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులను కూడా పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాల్లో ఇదే విధంగా దిగజారుడు రాజకీయాలు చేశారన్నారు. బషీరాబాద్ మండలం కుప్పన్ కోట్ గ్రామంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులకు పాల్పడడం వారి మూర?త్వం అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను చూపిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్ వైపే ఉందని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన నేతలు ఉన్న రవీందర్ గౌడ్ స్వగ్రామం సంగెంకలాన్, పెద్దేముల్ మండల కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ ఇలాఖాలో, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్ ఉన్న తాండూరు జినుగుర్తి గ్రామంలో శరణు అత్యధిక మెజార్టీతో గెలిచారని అన్నారు.
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మహేందర్ రెడ్డి మాదిరిగా భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కొన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వము, నిధులు ఇవ్వమని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 70 స్థానాలు గెలుపొందిదని సంతోషం చెప్పుకోచ్చారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం 100 సీట్లు గెలవక పోయినప్పటికీ గెలిచామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యేకు ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం లేకపోవడంతోనే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. పార్టీ గుర్తులు లేకుండానే ప్రజలు బీఆర్ఎస్ పక్షాన నిలబడ్డారని అన్నారు. వచ్చే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తులపై జరుగుతాయని. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపు నుంచి నాలుగు జెడ్పీటీసీ, స్థానాలు ఎంపీటీసీలను గెలిపించుకుని జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యేకు సవాల్ చేశారు. జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుని బీఆర్ఎస్ మద్దతు సర్పంచులకు నిధులు సాధించుకుంటామని భరోసా అందించారు. వచ్చే ఎన్నికలతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చాప్టర్ క్లోజ్ అవబోతోందని.. ఆయన తిరుమలాపూర్ వెళ్లిపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా మీ బెదిరింపు దౌర్జన్య రాజకీయాలు మానుకొని నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కితాబిచ్చారు. అలా కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలు,
కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి. బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, సీని యర్ నాయకులు పట్లోళ్ల రాంలింగారెడ్డి తదితరులు ఉన్నారు.


# నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



పరిగి : స్థానిక సంస్థల తొలివిడత ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే, గురువారం జరిగిన తొలి విడత సర్పంచ్ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం గండీడ్ మహ్మదాబాద్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 18 మంది సర్పంచ్ అభ్యర్థులు భారి మెజార్టీతో సర్పంచ్, లుగా గెలుపొందడం జరిగింది దీనిలో భాగంగానే శుక్రవారం గండేడ్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని నూతన సర్పంచులను కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...
నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, లు అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజలు మీపై నమ్మకం ఉంచి మిమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా గ్రామాల అభివృద్ధి ఆగదు ప్రతి సర్పంచ్ నిబద్ధతతో గ్రామ అభివృద్ధికి పాటుపడి పనిచేయాలని వారికి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్, పార్టీ పై వ్యతిరేకత మొదలైంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని వాటికీ నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే అన్నారు. మళ్లీ వచ్చేది రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే రెండు సంవత్సరాలు ఓపిక పడితే మళ్లీ కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎన్నుకుందాం గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గండేడ్ మహమ్మ దాబాద్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సమయంలో అలజడులు సృష్టిస్తే చర్యలు తప్పవు

- రెండవ దశ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



పరిగి : వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. వికారాబాద్ సబ్ డివిజన్‌లోని వికారాబాద్, బంట్వారం, మోమిన్ పేట్, మర్పల్లి, ధరూర్, కోటపల్లి, నవాబ్ పేట్ మండలాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... (12-12-2025) సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అవుతుంది. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వాడకం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధించబడింది. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు నిషేధం. అభ్యర్థులు 200 మీటర్ల వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పోలింగ్ స్టేషన్ లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి
వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే 'షీట్' కూడా ప్రారంభించడం జరుగుతుంది. పోలింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిషేధించబడ్డాయి. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ, స్పష్టం చేశారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ, తెలిపినారు.

## ఖాన్ కాలనీలో ఏకే వాటర్ ప్లాంట్ ప్రారంబించిన మీర్ మహ్మూద్ అలీ



పరిగి : పరిగి పట్టణంలోని ఖాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఏకే వాటర్ ప్లాంట్, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వాటర్ ప్లాంట్, ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహ్మూద్ అలీ,
అనంతరం ప్లాంట్ యజమానులు అబ్దుల్ అఫ్రోజ్, అబ్దుల్ ఓవైస్‌లకు మీర్ మహ్మూద్ అలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఈ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలని ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాన్ కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన మెటల్ షేర్లు.. రెండోరోజు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం వరుసగా రెండో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మెటల్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ మధ్య చర్చల తర్వాత భారత్-యూఎస్ వాణిజ్య చర్చలపై సెంటిమెంట్ బలపడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే 85,051.03 సెన్సెక్స్ పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 84,956.74 పాయింట్ల కనిష్టానికి తాకిన సెన్సెక్స్.. 85,320.82 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 449.52 పాయింట్లు లాభపడి.. 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 148.40 పాయింట్లు పెరిగి 26,046.95 వద్ద ముగిసింది.టాటా స్టీల్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. టాటా స్టీల్, రేమాండ్స్ లైఫ్, జుబిలియంట్ ఫూడ్, డీసీఎం శ్రీరామ్, కెఫిన్ టెక్, హెచ్‌యూఎల్, పీఐ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, పవర్ గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్ అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.18 శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.94 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.63 శాతం పెరిగింది. ఆ తర్వాత రియాల్టీ 1.53 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.46 శాతం, ఆయిల్, గ్యాస్ 1.11 శాతం లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, మీడియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారత్‌లో వెండి ఫ్యూచర్స్ చరిత్రలోనే తొలిసారిగా కిలోకు రూ.2లక్షల మార్క్‌ను దాటింది. ఈ ఏడాది వెండి దాదాపు 130శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా బలమైన డిమాండ్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు తదితర కారణాలతో వెండి ధర విపరీతంగా పెరిగింది.

# రోజూ ఒక నారింజ పండు తింటే డిప్రెషన్ తగ్గుతుందా



నారింజ పండ్లలో అనేక పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్ ఫుడ్ అంటారు. అవి శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. నారింజ పండ్లను చర్మానికి కూడా మంచివిగా భావిస్తారు. ఈ ప్రయోజనాలతో పాటు, రోజు నారింజ పండ్ల వినియోగం మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోజూ ఒక నారింజ పండు తినడం వల్ల డిప్రెషన్ ప్రమాదం 20 శాతం తగ్గుతుందని ఇటీవల ఓ అధ్యయనంలో తేలింది.మానసిక స్థితి ఎలా మెరుగుపడుతుంది నారింజ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి న్యూరాన్ల సరైన పెరుగుదలకు సహాయపడుతుంది. ఇంకా, ఇది కణాల మధ్య కమ్యూనికేషన్‌ను వేగవంతం చేయడానికి ఒక రక్షణ పొరను ఏర్పరుస్తుంది. విటమిన్ సి మెదడులోని కీలక రసాయనాల స్రావాన్ని నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి, మెదడు పనితీరును మెరుగుపరచడానికి, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి ఇది చాలా అవసరం. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉన్నందున, వాటిని తినడం వల్ల విటమిన్ సి రోజువారీ అవసరాన్ని కూడా తీరుస్తుంది. అంతేకాకుండా, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.
నారింజ తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలునారింజ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇంకా, నారింజ పండ్లను తినడం వల్ల మొటిమలకు చికిత్స చేయడంలో, మచ్చలను తగ్గించడంలో సహాయ పడుతుంది. ఫలితంగా చర్మం స్పష్టంగా, ప్రకాశవంతంగా ఉంటుంది .నారింజ పండ్లు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగు తుంది. క్రమం తప్పకుండా తినడం వల్ల కాలానుగుణ ఫ్లూ, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది.
నారింజ పండ్లను గుండె ఆరోగ్యానికి మంచి పండుగా పరిగణిస్తారు. నారింజ పండ్లలోని పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.రోజూ నారింజ పండ్లు తినడం వల్ల ఎముకలు బలపడతాయి. నారింజ పండ్లలో విటమిన్ సి, కాల్షియం, భాస్వరం వంటి పోషకాలు ఉంటాయి.
ఇవి ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి సహాయ పడతాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గెలుపే లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు





**మందమర్రి,డిసెంబర్ 12,** కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొట్టే సంపత్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్. అతను మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి కొట్టే సంపత్ ను గెలిపిస్తేనే ఊరు అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఏదైతే గ్యారెంటీ పథకాలే ఉన్నాయో అవి కచ్చితంగా ప్రతి ఒక్కరికి అందుతాయని, అలాగే వివేక్ వెంకటస్వామి గెలిచినప్పటి నుండి వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు నిధులు ఇవ్వడం జరిగిందని ఇంకా ఊరు అభివృద్ధి చేయడానికి వివేక్ వెంకటస్వామి ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరాటి శంకర్, మాజీ సర్పంచ్ రామటీంకి దుర్గమ్మ, జాడి పోచమ్మ, పాయిరాల శ్రీనివాస్, అరుణ్, కుమ్మరి తిరుపతి,జుమ్మడి లింగయ్య, తిరుపతి రాజేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎన్నికైన మామడ, లక్ష్మణ చందా మండల సర్పంచులను సన్మానించిన, సముద్రాల వేణుగోపాల చారి, శ్రీహరి రావు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి:** నిర్మల్ జిల్లా మామడ లక్ష్మణ్ చందా మండలంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి సర్పంచ్ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన మామడ, లక్ష్మణ్ చాందా మండలంలోని సర్పంచులను జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శాలువాతో సత్కరించి అభినందించారు. మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల ప్రజాపాలన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు గారు గాయిద్ పల్లి సర్పంచ్ సోనియా సంతోష్, తోడిగూడ (గోండుగుడా) మూతి బాయ్, అనంతపేట సర్పంచ్ తిరుమల్, కిషన్ రావు పేట సర్పంచ్ వసంతరావు, న్యూ లింగంపల్లి సర్పంచ్ బీమా గంగన్న, రాయదారి సర్పంచ్ బంక తిరుపతి, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్ లను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, కమలాకర్ రావు, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి విపత్తులపైఅధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర విపత్తు నిర్వహణ అధికారులు



**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి**నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి విపత్తులు, పరిశ్రమల్లో ప్రమాదాలు వంటి పరిస్థితులకు ఏ క్షణమైనా స్పందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కేంద్ర విపత్తు నిర్వహణ అ ది, కా ౦ ు ల ు సూచించారు. విపత్తు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర అధికారులు మాట్లాడుతూ, వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణనష్టం తగ్గించేందుకు విపత్తు దళాలు అత్యంత వేగంగా చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ కేంద్రాల్లో నిరంతరం పాల్గొని ప్రతిసమస్యను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకం అని పేర్కొంటూ, వాతావరణ శాఖ హెచ్చరికలు వచ్చిన వెంటనే ప్రమాద ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేసి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశించారు. విపత్తుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ సేవలను వినియోగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాధితులకు అవసరమైన మందులు, ఆహారం, అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, అగ్నిమాపక అధికారి ప్రభాకర్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్ డిసెంబర్ 12, 2025:**ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రం లో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగు నీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూర్ డిసెంబర్ 12, 2025:**జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా? సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సం?ల పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**వేమనపల్లి డిసెంబర్ 12, 2025:**2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో

# లెప్రసీ కేస్ డిటెక్షన్ పై వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు

### నిర్మల్ జిల్లా కుష్టు రహిత జిల్లాగా మార్చాలి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్



**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :**నిర్మల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ గారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు.లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి 31 వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి వ్యక్తిని పరీక్షించడం జరుగుతుందని తద్వారా లెప్రసి నీ గుర్తించి వెంటనే చికిత్స అందించి, వ్యాధి వ్యాప్తిని అడ్డుకోనే అవకాశం ఉంటుందని తెలియజేశారు. వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి వ్యాప్తి గురించి, అందుబాటులో ఉన్న చికిత్స గురించి, వ్యాధిపై ఉన్న అపోహాలను తొలగించడానికి విస్తృతంగా అవగా హన కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బంది లేదు కోరారు. తరువాత డాక్టర్ నాయన రెడ్డి హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి, శిక్షణ ఇవ్వడం జరిగింది. 14 సంవత్సరాల బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ ను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డాక్టర్ నయాన రెడ్డి,డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకాష్, ఆశిష్ రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి భారె రవీందర్ డిపిఎంవో రాజేశ్వర్ గంగన్న జిల్లాలోని వైద్యాధికారులు పర్యవేక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిష్పాక్షికంగా ముగించాలి

### ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...ఎస్సై అశోక్..

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం లో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా ముగియాలంటే ప్రతి ఓటరు, ప్రతి గ్రామ ప్రజలు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి లోకేశ్వరం పరిధిలో గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించ వలసిందిగా ఎస్సై అశోక్ సూచించారు. ఎన్నికల నియమాలు పోలింగ్ కేంద్రాల 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ బూత్ కేంద్రాల ప్రాంతాల్లో గుమిగూడ కూడదు.పోలింగ్ కేంద్రాల లోపల సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్స్, ఆయుధాలు, పెన్నులు, అగ్ని పదార్థాలు అనుమతించబడవు.పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతి పాటించాలి.పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, విధంగా గొడవలకు దారి తీసే పోస్టులు పెట్టిన వారిపై పోలీసుల కఠిన చర్యలు ఉంటాయి. ప్రత్యేక పర్యవేక్షణ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఎలాంటి సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా వెంటనే పోలీసులకు తెలియజేయాలి.ఎన్నికలు ముగిసిన తర్వాత విజయో త్సవ ర్యాలీలు నిర్వహించరాదు. సంబంధిత అధికారుల అనుమతితో మాత్రమే నిర్ణయించిన రోజున ర్యాలీలు నిర్వహించాలి.విజయోత్సవ ర్యాలీల్లో టపాకాయలు పేల్చడం నిషేధం. సున్నిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్లు నిర్వహించి ప్రజల్లో ధైర్యం, నమ్మకం పెంపొందించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలతో విధులు నిర్వర్తిస్తుందని ఎస్సై అశోక్ తెలిపారు.ప్రజలు నిర్భయంగా బయటకు వచ్చి, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు



తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ T20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది.భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యులర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబె ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత టీ20జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క టీ20అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య టీ20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం.హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది.భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. టీ20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు.అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేకపోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.

# 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత



దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్‌ను మొదట బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), వివాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్ఇండియా చేసిన 425 పరుగులు టాప్‌లో ఉండేది.ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్‌లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు.టీమ్ఇండియా ఇన్నింగ్స్‌లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3%ఇ%4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులుబీ 17 బంతుల్లో, 3%ఇ4, 1ఇ% 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులుబీ 12 బంతుల్లో, 1%ఇ4, 3ఇ%6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు.

# ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలం పాటలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అన్నీ ఫ్రాంచైజీలు అత్యుత్తమ ప్రతిభ కలిగినవారిని పొందడానికి గట్టిగా పోటీపడతాయి. ఎన్నో సంవత్సరాలుగా మంచి ప్రతిభను కనబరుస్తారనే ఆటగాళ్లను.. భారీ వేలం వేసి సొంతం చేసుకుంటున్నారు. టైట్ మ్యాచ్‌లలో తేడాను చూపించగల గేమ్-ఛేంజర్‌లపై జట్లు అపారమైన విలువను ప్రతిబింబిస్తాయి. 2008లో జరిగిన మొదటి ఐపీఎల్ వేలంలో ఎంఎస్ ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ 9.5 కోట్లకు ధోనిని కొనగోలు చేసింది. ఈ లీగ్‌లో పెద్ద మొత్తంలో వేలం వేయడానికి నాంది పలికింది. తరువాతి సంవత్సరం.. కెవిన్ పీటర్సన్, ఆండ్రూ ఫ్లింటాఫ్ వంటి ఆటగాళ్లు 9.8 కోట్లు సాధించారు. ఇది అంతర్జాతీయ తారలకు ఉన్న డిమాండ్‌ను హైలైట్ చేశాయి. తదుపరి దశాబ్దంలో పెరుగుతున్న ధరల ధోరణి కొనసాగింది. గౌతమ్ గంభీర్ 2011లో 14.9 కోట్లతో అత్యధిక ధర కలిగిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత 2012లో రవీంద్ర జడేజా 12.8 కోట్లు పలికాడు. అనుభవజ్ఞులైన, మ్యాచ్-విన్నింగ్ ఆటగాళ్ల విలువను చూపిస్తూ.. %=జదీ%, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా 14 కోట్లు, 16 కోట్లకు యువరాజ్ సింగ్ కోసం పెద్ద మొత్తంలో సంతకాలు చేశారు. అదేవిధంగా షేన్ వాట్సన్, బెన్ స్టోక్స్, పాట్ కమ్మిన్స్ తరువాతి వేలాలలో 9.5 కోట్ల నుంచి 15.5 కోట్ల వరకు అధిక ఫీజులను పొందారు. ఇది వారి ఆల్-రౌండ్ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో ఈ వేలం కొత్త శిఖరాలకు చేరుకుంది.

# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్

ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హురాలిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్ నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చు కోగలిగాను.నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్‌లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు,



త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్‌పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్, రెజ్లర్ సోమ్‌వీర్ రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువా త తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. “ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ.

# స్కాట్ ఎడ్వర్డ్స్ డబుల్ సెంచరీ

భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7, 2026 నుంచి ఐసీసీ మెన్స్ టీ 20 వరల్డ్ కప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటుండగా, అభిమానులు భారీ స్కోర్లు, మెరుపు బ్యాటింగ్‌ను ఆశిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లపై దృష్టి ఉన్నప్పటికీ, చిన్న జట్లు కూడా తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. అటువంటి జట్లలో ఒకటి నెదర్లాండ్స్, ఇది ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్‌లో ఉంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందే నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఒక టీ20 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి తన సత్తా చాటాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఒక స్థానిక టీ20 టోర్నమెంట్, క్లెంజో గ్రూప్ షీల్డ్ టోర్నమెంట్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్ బౌండరీలు, సిక్సర్లతో బౌలర్ల మీద విరుచుకుపడ్డాడు. ఆల్టోనా స్పోర్ట్స్ టీ20 ఫస్ట్ 11 తరఫున ఆడిన ఎడ్వర్డ్స్, నాలుగో రౌండ్‌లో విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుపై మెరుపు డబుల్ సెంచరీ సాధించాడు. నెదర్లాండ్స్ తరఫున 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఎడ్వర్డ్స్, లోకల్ బౌలర్లపై అత్యంత దూకుడుగా దాడి చేశాడు. విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఎడ్వర్డ్స్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ విలియమ్స్ బౌలర్లపై విరుచుకుపడి, కేవలం 81 బంతుల్లో 229 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను మొదటి బంతి నుంచి చివరి బంతి వరకు క్రీజులో ఉండి, అజేయంగా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఫోర్ల కంటే సిక్సర్లు ఎక్కువ కొట్టడం విశేషం. ఈ మ్యాచులో అతడి స్ట్రైక్ రేట్ 282 కాగా, 23 సిక్సులు, 14 ఫోర్లు బాదాడు. ఇది ఒక స్థానిక టీ20 టోర్నమెంట్‌లో సాధించిన డబుల్ సెంచరీ కాబట్టి, ఈ స్కోరు అధికారిక రికార్డుల్లో లెక్కించబడదు. ఈ డబుల్ సెంచరీ వల్ల టీ20 ప్రపంచ కప్‌లో అతని లేదా అతని జట్టు ప్రదర్శనపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. అయినప్పటికీ 20 ఓవర్ల మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం ద్వారా అతను ఖచ్చితంగా ప్రశంసలు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు ఆల్టోనా మొత్తం 304 పరుగులు చేసింది.




# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి



నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్..



హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.

# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం




బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని
ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ = అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నా రు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. %ూశ్రీంశీ =ఝుం% - కొడుకు కోసం కేకును తయారు చేసిన యంగ్ హీరో ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్క్రీన్ తప్ప ఆఫ్ ది స్క్రీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్క్రీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శక త్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది?

# వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ పిటిషన్



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో, ఈ-కామర్స్ వేదికలలో తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే పోస్టులు వైరల్ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆయా పోస్టులను వెంటనే తొలగించేలా ఆదేశించాలని, వాటిని ప్రచారంలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ తరఫున ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. అభ్యంతరకర లింక్ లను కోర్టుకు సమర్పించాలని పవన్ కల్యాణ్ న్యాయవాదిని ఆదేశించింది. ఇందుకోసం రెండు రోజులు గడువు ఇచ్చింది. పిటిషనర్ కు అభ్యంతరకరమైన లింక్ లను ఏడు రోజుల్లోగా తొలగించాలని సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.గతంలో ఈ అంశంపైనే పలువురు సినీ ప్రముఖులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, మోహన్ బాబు, మంచు విష్ణు, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, శిల్పాశెట్టి, కరణ్ జోహార్, అనిల్ కపూర్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు : మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861